

అప్రమత్తంగా లేకుంటే ముప్పే

- జిల్లాలో తగ్గిన హెచ్ఐవి వ్యాప్తి
- నమోదవుతున్న కేసులు
- అంతుచిక్కని స్వాప్ కేసులు
- నేడు ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ దినం

ఎయిడ్స్... ఒక దశాబ్దం కిందట ఈ పేరు వింటే జనం హడలెత్తిపోయేవారు. 'ఎయిడ్స్‌కు మందు లేదు. నివారణ ఒక్కటే మార్గం' అంటూ నినాదాలు హోరెత్తేవి. జిల్లాలో కేసుల నమోదు కూడా అదే స్థాయిలో ఉండేవి. ప్రభుత్వం చేపట్టిన విస్తృత ప్రచారం, ప్రజల్లో వచ్చిన చైతన్యం ఫలితంగా కేసుల సంఖ్య క్రమేణా తగ్గుముఖం పట్టింది. హెచ్ఐవి కేసుల సంఖ్య అటు ఇటుగా ఉన్నా వ్యాప్తి తగ్గడం కొంత ఊరటనిస్తోంది. వైరస్ వ్యాప్తి తగ్గినా ముప్పు మాత్రం పొంచి ఉందని, అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ అధికారులు చెప్తున్నారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో గత పదేళ్లుగా 11,52,237 పరీక్షలు నిర్వహించారు. వారిలో 7,280 హెచ్ఐవి బారిన పడినట్లు గుర్తించారు. 4,08,588 గర్భిణులకు పరీక్షలు చేయగా 286 మందికి వైరస్ సోకింది. ఈ ఏడాది 16 మంది గర్భిణులకు వైరస్ సోకింది. వీరిలో తొమ్మిది మంది ప్రసవానంతరం ఇళ్లకు వెళ్లిపోవడంతో పిల్లలకు వ్యాధి సోకిందీ, లేనిదీ తేల్లేదు. మరో ఏడుగురిని పరీక్షించగా వైరస్ లేదని తేల్చారు. జిల్లాలో ఐదు మండలాలను హై రిస్క్ సెంటర్లుగా గుర్తించారు. సేకరించిన రక్త నమూనాలు, పాజిటివిటీ రేటు ఆధారంగా వైరస్ వ్యాప్తిగా ఎక్కువ ఉన్నట్లు తేల్చారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వాస్పత్రులతో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు చేస్తున్నారు. వైరస్ బారిన పడిన వారిని ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ వైరల్ లోడ్ పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

వైరల్ లోడ్ పెరిగి ఎయిడ్స్‌కు దారి తీసే పరిస్థితి ఉన్న బాధితులను శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, టెక్కలి జిల్లా కేంద్రాస్పత్రిలో ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఎఆర్‌టి సెంటర్‌తో పాటు సోంపేట, పలాస, ఇచ్ఛాపురం, పాతపట్నం, రణస్థలం ఎఆర్‌టి లింక్ సెంటర్లు అనుబంధంగా పనిచేస్తున్నాయి. వీటిలో పరీక్షలు నిర్వహించడంతో పాటు బాధితులకు అవసరమైన వైద్యసాయం, ఉచితంగా మందులు అందజేస్తున్నారు.

విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు

ఎయిడ్స్ బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు దోహదపడినా, పూర్తిస్థాయి నిర్మూలన సాధ్యం కాలేదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకునే వారి సంఖ్య పెరిగింది.

వ్యాధి సోకేందుకు కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఏటా డిసెంబరు ఒకటో తేదీన ఎయిడ్స్ దినోత్సవం నిర్వహిస్తున్నారు. 1988లో తొలిసారి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.



అంతుచిక్కని స్వాప్ కేసులు

జిల్లాలో పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న జాతీయ రహదారి పక్కన ఉన్న డాబాల్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిలో ఎక్కువ వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తమిళనాడు, బెంగళూరు, ఒడిశా, కోల్‌కతా, హైదరాబాద్ ప్రాంతాల నుంచి వస్తున్న లారీ డ్రైవర్లు ఎక్కువ మంది వైరస్ బారిన పడుతున్నట్లు తెలుస్తోంది.

వీరికి వైరస్ అని తేలిన తర్వాత తమ ఫోన్ నంబర్లు మార్చేయడంతో వీరి భార్యలకు వైరస్ సోకినా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. వీరితోపాటు తమకు వైరస్ ఉందని తేలిన తర్వాత వివాహేతర సంబంధాల్లో పాల్గొనడంతో సంబంధిత మహిళలను వైద్యారోగ్యశాఖ అధికారులు గుర్తించలేకపోతున్నారు.

నేడు ర్యాలీ

ప్రపంచ ఎయిడ్ దినం సందర్భంగా శ్రీకాకుళం నగరంలో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యాన బుధవారం ర్యాలీ నిర్వహించనున్నారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ర్యాలీని ప్రారంభించనున్నారు. డిఎంహెచ్ఒ కార్యాలయం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ అనంతరం సభ నిర్వహించనున్నారు.

అవగాహనతోనే వైరస్‌కు దూరం

వైరస్ బారిన పడకుండా ప్రతిఒక్కరూ అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలి. సురక్షిత లైంగిక పద్ధతులు పాటించాలి. హెచ్ఐవి, ఎయిడ్స్ రోగులకు అన్నిరకాల వైద్య సాయం అందిస్తున్నాం. క్రమం తప్పకుండా మందులు వాడడం వల్ల జీవిత కాలం పెరుగుతుంది. గర్భిణుల్లో హెచ్ఐవి ఉంటే, బిడ్డకు సోకుండా ఉండేందుకు సకాలంలో మందులు అందిస్తున్నాం. ఎఆర్‌టి సెంటర్లలో వైద్యులు, ఇతర ఖాళీ పోస్టులను భర్తీ చేశాం. అవసరమైన మందులు, కిట్‌లు అందుబాటులో ఉన్నాయి.

- డా. ఎన్.అనురాధ,
జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి కంట్రోల్ అధికారి

పదేళ్లుగా నమోదైన హెచ్ఐవి కేసులు, బాధితుల వివరాలు

సంవత్సరం	చేసిన పరీక్షలు	బాధితులు	శాతం
2013-14	77,805	1183	1.52
2014-15	1,00,348	1110	1.11
2015-16	1,11,737	1012	0.91
2016-17	1,21,714	954	0.78
2017-18	1,32,997	800	0.60
2018-19	1,07,986	691	0.64
2019-20	1,36,259	527	0.39
2020-21	69,012	307	0.44
2021-22	1,22,856	423	0.34
2022-23	80,587	304	0.37
(నవంబరు వరకు)			

ఉపాధ్యాయుల నిరసన జాగరణ



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, పలాస, టెక్కలి

ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో చేపట్టిన ఆందోళనను భగ్నం చేయడాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు శ్రీకాకుళం, పలాస, టెక్కలిలో బుధవారం నిరసన కార్యక్రమాలను చేపట్టారు. శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ కూడలిలో నిరసన జాగరణను చేపట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాల నుంచి మినహాయిస్తున్న సేవింగ్స్ నుంచి అవసరాల కోసం లోన్లు పెట్టుకుంటే సకాలంలో చెల్లించాలని చేసిన ప్రాతినిధ్యాలకు ప్రభుత్వం స్పందించలేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, రాష్ట్ర కౌన్సిలర్ గొంటి గిరిధర్ విమర్శించారు. హక్కులను అడిగితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు జి.ధనలక్ష్మి, కోశాధికారి బి.శ్రీరామ్మూర్తి, జిల్లా కార్యదర్శి జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పలాసలో కాశీబుగ్గ పాతబస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కారక్రమంలో యుటిఎఫ్ నాయకులు కె.రమేష్, జి.కోదండరావు, బి.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్‌కి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, పి.జగదీష్, కె.దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేదరికం దూరం



నమూనా చెక్కును అందజేస్తున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

విద్యతోనే పేదరికాన్ని రూపుమాపవచ్చని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. విద్యా దీవెన పథకం కింద జులై-సెప్టెంబరు త్రైమాసికం నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో బుధవారం బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్న స్పీకర్ మాట్లాడుతూ పిల్లలను పనిలోకి కాకుండా పాఠశాలలకు పంపే విధంగా తల్లులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. చదువుతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో విద్యా దీవెన ద్వారా 57,753 విద్యార్థులకు గానూ 51,725 మంది తల్లుల ఖాతాలో రూ.29.73 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అనంతరం నమూనా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి గడ్డెమ్మ, సంక్షేమ శాఖాధికారి ఇ.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పంచాయతీల ప్రణాళికలు అత్యంత కీలకమని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆ దిశగా సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ఏడాది కాలం పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. జిల్లా పంచాయతీరాజ్ రిసోర్స్ సెంటర్‌లో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023-24 రూపొందించడానికి జెడ్‌పి సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి శిక్షణా తరగతులను ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలోని ఆదాయ వనరులు, ప్రభుత్వం నుంచి అందిస్తున్న నిధులు, ఇతర సౌకర్యాలకు తగ్గట్లుగా ప్రణాళికలు పక్కాగా ఉండాలన్నారు. ఆదాయానికి మించి ఖర్చులు చూపడం సరికాదని చెప్పారు. ఓవర్ డ్రాఫ్ట లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు, నోడల్ అధికారులు, ఎంపిడిఒలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

డాక్టర్లకు డ్రెస్ కోడ్

- మహిళా వైద్యులు, సిబ్బంది, విద్యార్థులకు చీర, చుడీదార్
- యాప్రాన్, స్టెతస్కోప్ తప్పనిసరి
- వైద్య విద్యార్థులు జీన్స్, టీ షర్ట్ ధరించకూడదు
- రోజుకు మూడుసార్లు ముఖ హాజరు
- నేటి నుంచి అమలు



ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

బోధనాస్పత్రుల్లో సిబ్బంది వస్త్రధారణతో నియమ, నిబంధనలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా మహిళా వైద్యులు, వైద్య విద్యార్థినులు తప్పనిసరిగా చీర గానీ చుడీదార్ గానీ ధరించాలని, జుట్టు వదులుగా వదిలేయకుండా ముడి వేసుకోవాలని, విధి నిర్వహణలో యాప్రాన్‌ను ధరించడంతో పాటు మెడలో స్టెతస్కోప్ తప్పనిసరిగా ఉండాలని నిర్దేశించింది. ఇక వైద్యులు, సిబ్బంది రోజులో మూడుసార్లు కచ్చితంగా ముఖ హాజరు నమోదు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు సర్క్యులర్లు జారీ చేశారు.

బోధనాస్పత్రుల్లో పనిచేసే వైద్య సిబ్బంది ఇకపై తమకు నచ్చిన వస్త్రాలను ధరించి విధులకు హాజరు కాకూడదని బోధనాస్పత్రుల సూపరింటెండెంట్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీనికి అనుగుణంగా జిల్లా కేంద్రంలోని సర్వజనాస్పత్రితో పాటు మిగిలిన ఆస్పత్రుల సూపరింటెండెంట్లు వైద్యుల డ్రెస్ కోడ్, ముఖ హాజరుకు సంబంధించి నిబంధనలపై సర్క్యులర్‌ను జారీ చేశారు. వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో తప్పనిసరిగా చక్కని వస్త్రధారణతో ఉండాలని, ప్రధానంగా యాప్రాన్ వేసుకోవడంతో పాటు మెడలో తప్పనిసరిగా స్టెతస్కోప్ ధరించాల్సి ఉంటుంది. వైద్య విద్యార్థులు విధులకు హాజరయ్యే సమయంలో సాధారణ వస్త్రధారణతో పాటు బూట్లు వేసుకోవాలి. జుట్టు, గెడ్డం చక్కగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. మహిళా వైద్యులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థినులు తప్పనిసరిగా చీరలు, చుడీదార్లతో విధులకు హాజరు కావాలి. జుట్టును హెయిర్ బాండ్‌తో ముడి వేసుకోవాలి. జీన్స్, టీ షర్ట్ వేసుకోకూడదని ఆదేశాల్లో పేర్కొన్నారు.

రోజూ మూడుసార్లు ముఖ హాజరు

వైద్యారోగ్యశాఖలోనూ ముఖ హాజరు విధానాన్ని ఈనెల ఒకటో తేదీ నుంచి అమలు చేయనున్నారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. బోధనాస్పత్రుల్లో పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా హెల్త్ ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్ (ముఖ హాజరు)కు సంబంధించి ఎన్‌రోల్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం తప్పనిసరిగా ముఖ హాజరు వేయాలి. ఉన్నతాధికారులు ఆదేశాలకు అనుగుణంగా ఎన్‌రోల్ కాని వైద్యులు, వైద్య సిబ్బందిపై డిఎంఇ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తప్పవని సూపరింటెండెంట్లు సర్క్యులర్లు జారీ చేశారు.

అలసత్వం వద్దు

ఆస్పత్రుల్లో రోగులను చేర్చుకునే విషయంలో అలసత్వాన్ని ప్రదర్శించరాదని తాజా ఆదేశాల్లో స్పష్టం చేశారు. రోగుల సహాయకులు ఉన్నా, లేకపోయినా రోగిని సకాలంలో ఆస్పత్రిలో చేర్చుకోవాలని ఆ ఉత్తర్వుల్లో సూచించారు. ప్రతి విభాగంలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం అమలుకు సంబంధించిన కచ్చితమైన పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి వారం యూనిట్ల వారీగా ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన సమీక్షను డిఎంఇ నిర్వహించనున్నారు. తాజా నిబంధనలపై వైద్యులు, సిబ్బంది పెదవి విరుస్తున్నారు. విధి నిర్వహణలో అలసత్వంగా ఉన్న వారిపై చర్యలు తీసుకున్నా పర్వాలేదని, ఏ బట్టలు వేసుకోవాలి, ఎటువంటి బూట్లు వేసుకోవాలి, జడ ఎలా వేసుకోవాలో ఆదేశించడం దారుణమంటున్నారు.

పరిశ్రమల స్థాపన వేగవంతం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో కొత్త పరిశ్రమల మంజూరు విషయంలో ఎటువంటి జాప్యం ఉండరాదని, పరిశ్రమల స్థాపన జిల్లాలో మరింత వేగవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 64 ప్రతిపాదనలు రాగా అన్ని ప్రతిపాదనలకు పూర్తి అనుమతులను మంజూరు చేశామన్నారు. ఇవేకాకుండా జిల్లాలో మరిన్ని పరిశ్రమలు స్థాపించేలా సలహాలు, సూచనలు తెలియజేయాలని కమిటీ సభ్యులను కోరారు. జిల్లాస్థాయిలో ఇండస్ట్రియల్ పార్కు కోసం ఐదెకరాల భూమిని కేటాయించాలని కోరగా కలెక్టర్ అనుమతి తెలిపారు. టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ స్కీమ్‌ను జిల్లాలో అమలు చేయాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై పూర్తి చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల భాగస్వామ్యంతోనే పరిశ్రమల అనుమతులు సులభతరం అవుతుందని వివరించారు. సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ జె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.శంకర్ నాయక్, పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి రమణారావు, పి.వి.ఎస్ రామ్మోహన్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత పి.వి.ఎస్ రామ్మోహనరావు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ రాజీనామా చేయాలి

మాజీ మంత్రి కళా వెంకటరావు

ప్రజాశక్తి - పలాస

వైఎస్ వివేకా హత్య కేసు విచారణను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయించడం సిఎం జగన్‌కు చెంపదెబ్బ అని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావు అన్నారు. కొద్ది నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపిపి నిమ్మాన బైరాగి కుటుంబాన్ని కళా వెంకటరావు బుధవారం పరామర్శించారు. బైరాగి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటువంటి అసమర్థ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సొంత చిన్నాన్న హత్య కేసును ఛేదించలేని వాడు రాష్ట్రాన్ని ఎలా పాలిస్తాడని విమర్శించారు. వివేకాను ఎవరు చంపారు? ఎందుకు చంపారు? అనే విషయాలు వెలుగులోకి రావాలన్నారు. దీనిపై సిఎం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసి టిడిపి శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తుపాకీ రాజ్యం పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.9 లక్షల కోట్లు అప్పు చేసిందని, అభివృద్ధి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడం లేదని, ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాల్లేవన్నారు. సమావేశంలో నిమ్మాన పాపారావు, లావేరు మాజీ జెడ్‌పిటిసి మధుబాబు, ఎం.సురేష్, గాలి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు

- జియోట్యాగింగ్ కాని ఇళ్లకు బిల్లులు చెల్లింపులు
- ఎఇలకు ఉద్యోగోన్నతులు కల్పించి డిఇ పోస్టుల భర్తీ
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రమేష్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునేందుకు ముందుకు వస్తే అటువంటి వారందరికీ ఇళ్లు కేటాయిస్తామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా గార మండలం లింగాలవలసలోని జగనన్న లేఅవుట్‌ను సందర్శించి అనంతరం కలెక్టరేట్‌లో గృహ నిర్మాణాల ప్రగతిపై బుధవారం సమీక్షించారు. గృహ నిర్మాణాలకు మూడో ఆప్షన్‌ను ఎంపిక చేసుకున్న లబ్ధిదారుల్లో పది మందికి ఇళ్లు నిర్మించేందుకు ఒక కాంట్రాక్టర్‌కు బాధ్యతలను ఇప్పటికే అప్పగించామన్నారు. గతంలో రూపాయి చెల్లించి, ఆన్‌లైన్‌లో నమోదైన ఇళ్లను రద్దు చేసి కొత్త కేటాయింపులు చేస్తామని చెప్పారు. ఆన్‌లైన్‌లో ఇళ్ల నమోదై కరోనా సమయంలో జియో ట్యాగింగ్ కాని ఇళ్లకు కేటాయింపులు ఇచ్చి బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు వేగవంతం చేసేందుకు పదేసి మంది లబ్ధిదారులకు ఒక్కో కాంట్రాక్టర్‌కు ఇప్పటికే బాధ్యతలను అప్పగించామన్నారు. కోర్టు కేసులు, వర్షాలు, ఇతర ఇబ్బందులు వల్ల నిర్మాణాలు సరిగా సాగలేదన్నారు. జిల్లాలో ఇళ్ల నిర్మాణాల పురోగతి బాగుందని, మరింత వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి లబ్ధిదారునికి ఇసుక 20 టన్నుల కంటే ఎక్కడైనా తక్కువ సరఫరా చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఇబ్బందులు తలెత్తకుండా డిఇలను నియమిస్తామని చెప్పారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ఒక కన్‌స్ట్రక్షన్ కన్సల్టెన్సీకు ఇస్తే వేగవంతమవుతాయని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం సూచించారు. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండానే బ్యాంకర్లు వాయిదా సొమ్ములు చెల్లించాలని అడుగుతున్నారని చెప్పారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ సక్రమంగా కాలేదన్నారు.

పలాస నియోజకవర్గంలో లే అవుట్లు మార్చాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు చెప్పారు. అభ్యంతరం లేని భూమిని గుర్తించి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జెసిని ఆదేశించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లను డెప్యుటేషన్‌కు అనుమతించాలని మంత్రి చెప్పగా, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ ప్రస్తుతం గడప గడపకు కార్యక్రమం నడుస్తున్నదున డెప్యుటేషన్లు లేవన్నారు. ఆ కార్యక్రమం పూర్తయితే సచివాలయాల సిబ్బందికి బదిలీలు ఉంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేసిందన్నారు. ఇళ్ల నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చి లోగా పూర్తి చేయకుంటే రద్దవుతాయని చెప్పారు. జిల్లాలో ఇళ్ల నిర్మాణాలకు సిమెంటు, ఇనుము, ఇసుకకు కొరత లేదని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో చేపడుతున్న హౌసింగ్ వివరాలను మంత్రికి వివరించారు. సమావేశంలో జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, డిసిసిబి అధ్యక్షులు కె.రాజేశ్వరరావు, కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

లింగాలవలస లేఅవుట్ పరిశీలన

గార మండలం లింగాలవలసలోని జగనన్న లేఅవుట్‌ను రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో కలిసి మంత్రి రమేష్ సందర్శించారు. ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌలిక వసతులను పరిశీలించి పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు.

చంద్రబాబు సెంటు స్థలమైనా ఇచ్చారా?

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి నడిపిన గత ప్రభుత్వ హయాంలో ఎవరికైనా సెంటు స్థలం కొని ఇళ్లు కట్టించారా అని మంత్రి రమేష్ ప్రశ్నించారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలకు ఏ ముఖం పెట్టుకుని వస్తారని పవన్‌ను ప్రశ్నించారు. జగన్‌ను ఎదుర్కోవడానికి చంద్రబాబుకు ధైర్యం చాలక మరోసారి పొత్తులకు ఎగబడుతున్నారని చెప్పారు. కుప్పంలో చంద్రబాబు, మంగళగిరిలో లోకేష్, పవన్ ఎక్కడ పోటీ చేసినా ఓడిపోతారన్నారు.

అద్దెకు ఆర్‌టిసి స్థలాలు

విజయనగరం జోన్-1 ఇడి రవికుమార్

ప్రజాశక్తి - పలాస

ఆదాయ మార్గాల కోసం ఆర్‌టిసి కాంప్లెక్స్ సమీపంలోని స్థలాలను లీజుకు ఇవ్వనున్నామని ఆర్‌టిసి విజయనగరం జోన్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.రవికుమార్ తెలిపారు. పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్, డిపోను బుధవారం ఆయన సందర్శించారు. బస్టాండ్‌లో హమాలీల కోసం లోడింగ్, అన్ లోడింగ్ నిమిత్తం తయారు చేసిన నిచ్చెన ర్యాంపులు, పలాస డిపోలో నూతనంగా నిర్మాణం చేసిన కంట్రోల్ గదిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జోన్ పరిధిలో పలాస, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి, పాడేరు తదితర 16 ఆర్‌టిసి కాంప్లెక్స్‌ల్లో స్థలాలను లీజుకు ఇవ్వనున్నామని చెప్పారు. వీటిని నుంచి వచ్చే ఆదాయాన్ని సంస్థ అభివృద్ధి కోసం వెచ్చించనున్నట్లు తెలిపారు. పలాసలో పార్శిల్ సర్వీస్ బాగుందని, శ్రీకాకుళంతో పోటీగా వ్యాపారం సాగుతుందన్నారు. ఆయన వెంట జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.వి రాజు, పలాస డిపో మేనేజర్ వి.శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ పి.ఎస్ కుమార్, ఎఇలు బి.శ్రీనివాసరావు, బి.రవికుమార్ తదితరులు ఉన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
I.P.42/2021

Between :
Sri Jarajapu Rohit ...Petitioner
And:
Smt. V. Subbalakshmi & 10 others ...Respondents

NOTICE

To,
Respondent No.7:
Sri Mithara, S/o. Father name not known to the Petitioner, Private Employee, Hindu, aged about 29 years, R/at Sivalayam Street, Near Ramalakshmana Theatre, Srikakulam.

Please take notice that the above named petitioner has instituted the above I.P. against the respondents for declare the petitioner as insolvent and the matter stands posted to **16-12-2022** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-12-2022 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

S.S. CHALAM,
Advocate
Visakhapatnam
Cell: 9440615945.

డాక్యు మెంటర్ మిస్సింగ్ ప్రకటన

క్లాయింట్ దారుడు : **మెండ రమణ** S\o రాములు (లేటు), **చిరునామా:** డోర్ నెం: 4-40, **ఖాన్‌సాహెబ్‌పేట** గ్రామం, **మబగాం పంచాయితీ, పోలాకి మండలం, శ్రీకాకుళం** జిల్లా- 532421.

విషయం: మెండ రమణ ఖాతా నెంబర్ 397 సర్వే నెం. 23/9A 36 సెంట్లు పల్లం భూమి మబగాం రెవిన్యూ పరిధిలో గల డాక్యుమెంట్ పోయినది. **25-11-2022 తేదీన ఖాన్‌సాహెబ్‌పేట** గ్రామం నుండి **మబగాం** వెళ్ళి జిరాక్స్ కాఫీలు తీసుకొని వస్తూండగా ఒరిజినల్ డాక్యుమెంట్స్ మార్గమద్యలో పడిపోయినది. **డాక్యుమెంట్ నెం. 636/2001.** నేను **30-11-2022 న పోలాకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు** చేయడం జరిగింది. నా **ఒరిజనల్ డాక్యుమెంట్** దొరికిన యెడల **ఈ** క్రింది **నెంబర్‌**కి ఫోన్ చెయ్యటం గానీ లేదా **పోలీస్ స్టేషన్‌**కి గాని ఇవ్వవలసినదిగా కోరుకుంటున్నాను.

6303199342

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAm
I.A 248/2021 IN OS 93/2019

Between: **Korada Rama Narasingarao (died)** 4 others --Petitioners /plaintiffs
And : **Korada Swarna Kumari and** 3 others --Respondants / Defendants
To**R1.Korada Swarna** Kumari W/o late venkata rama sadhu rao , R/at C/o P.Narasimhamurthy. LIC Agent , Belemara Village ,Polaki mandalam & Taluka , Srikakulam District.
R2. Korada Sadhu Naveen S/o late venkata rama sadhu rao - Rest do-
R3.Korada Sadhu Kamal S/o late venkata rama sadhu rao - Rest do-

Please take notice that the above IA **248/2021** IN os **93/19** is posted to **13-12-2022** for your appearance ,you are hereby directed to appear before the Honourable court on **13-12-2022** without fail otherwise the matter will be decided in your absence.

K SATYA VANI,
Advocavte ,Srikakulam
Cell No.9985109366

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAm
I.A 247/2021 IN OS 93/2019

Between: **Korada Rama Narasingarao** (died) 4 others --- Petitioners /plaintiffs
And : **Korada Swarna Kumari and** 3 others --Respondants / Defendants

To
R1.Korada Swarna Kumari W/o late venkata rama sadhu rao , R/at C/o P.Narasimhamurthy .LIC Agent ,Belemara Village ,Polaki mandalam & Taluka , Srikakulam District
R2 . Korada Sadhu Naveen S/o late venkata rama sadhu rao - Rest do-
R3.Korada Sadhu Kamal S/o late venkata rama sadhu rao - Rest do-

Please take notice that the above **IA 247/2021** IN os **93/19** is posted to **13-12-2022** for your appearance ,you are hereby directed to appear before the Honourable court on **13-12-2022** without fail otherwise the matter will be decided in your absence.

K SATYA VANI,
Advocate ,Srikakulam
Cell No.9985109366

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఎమ్మెల్యే బెందాళం అశోక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే అశోక్ వైద్యులకు సూచించారు. బుధవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. మూడేళ్ల తర్వాత సమావేశం ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. నిత్యం కమ్యూనిటీ ఆస్పత్రి సేవలు వివాదాస్పదంగా మారుతోందని వైద్యులు, సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతులు మార్చుకోవాలని, ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ ఆస్పత్రికి వస్తున్నా, వారిని నిరాశ పరుస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో మందులు, అక్సిజన్ సిద్దంగా ఉంచుకోవాలని అన్నారు. పోస్ట్ మార్టం గది మరమ్మతు పనులు చేపట్టాలని, అబివద్ధి నిధులు నుండి కేటాయించి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు..అనంతరం పోస్ట్ మార్టం గది పరిశీలించారు. సమావేశంలో వైద్యులు డాక్టరు అనుషా, వేచ్చా సంతోష్, డాక్టరు వెచ్చా నీలిమ, డాక్టరు రమేష్‌నాయడు, ప్రేమ్ కుమార్, గోవింద్, నందిక జాని, తదతరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్లకు తక్షణమే జీతాలు చెల్లించాలి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గెస్ట్ లెక్చరర్లు

ప్రజాశక్తి - పలాస

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు తక్షణమే జీతాలు చెల్లించాలని జిల్లా ఎపి గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. కాశీబుగ్గలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజుకు బుధవారం జీతాలు చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు విడుదలైనా జీతాలు మాత్రం చెల్లించడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఏడాదిలో పది నెలలుగా జీతాలు అందగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జులై నుంచి క్లాసులు చెప్పించుకుని అక్టోబర్ నుండి జీతాలు ఇస్తామని అధికారులు చెప్పడం దారుణమన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పినకాన వైకుంఠరావు, రూపు సుందర్, గణేష్, తిరుపతి, రాంబాబు, వెంకటరావు, నారాయణ, భవాని, తదితరులు పాల్గొన్నారు.

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగరాజు, రిటైర్డ్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కంటాక్స్ పి.వి రావు కుటుంబసభ్యులు బుధవారం సందర్శించారు. అనివెట్టి మండలంలో వారికి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ వి.హరి సూర్యప్రకాష్, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, పాలక మండలి మాజీ సభ్యులు మండవిల్లి రవి, ధర్మాన ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

బంగారు కాయిన్ అందజేత

పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన పి.సత్యనారాయణ రాజు స్వామి వారికి ఎనిమిది గ్రాముల బంగారు కాయిన్‌ను ఇఒకు అందజేశారు.

విద్యార్థినులకు అవగాహన

ఇచ్ఛాపురం: ఆడ పిల్లలకు సమాజంలో జరుగుతున్న వేధింపులపై కెజిబివి స్కూల్‌లో విద్యార్థినులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్‌లు ఉలల భారతీ దివ్య, లాభాల స్వర్ణమణి బాలికలు ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలకు వేధింపుపై కఠిన చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి లక్ష్మి, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎంజిఆర్‌కు లోకేష్ ప్రశంస



లోకేష్‌ను కలిసిన ఎంజిఆర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాతపట్నం నియోజకవర్గ టిడిపి సీనియరు నాయకులు మామిడి గోవిందరావును అభినందించారు. ఉండవల్లిలో లోకేష్‌ను ఆయన బుధవారం కలిసి పలు అంశాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో యువతకు, సీనియర్ నాయకులు ప్రాధాన్యత ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని లోకేష్ కోరారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కిరణ్

రణస్థలం: రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణకుమార్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు, జగనన్న హౌసింగ్ కాలనీలో గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. అందులో భాగంగా ప్రత్యేకంగా కలిసి ఎచ్చెర్ల నియోజకవర్గంలో గహనిర్మాణ సమస్యలపై మాట్లాడినట్లు తెలిపారు.

వైసిపిలో 60 కుటుంబాలు చేరిక



వైసిపిలో చేరిన వారికి కండువా వేస్తున్న ద్రాక్షాయణి

కంచిలి: మండలంలోని జాడపూడి పంచాయతీలో బుధవారం టిడిపి, ఇతర పార్టీలకు చెందిన 60 కుటుంబాలు సర్పంచ్ పి.ద్రాక్షాయణి, పి.జయరాం ఆధ్వర్యాన వైసిపిలో చేరాయి. ఎంపిపి పైల దేవదాస్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పలికలు జయరాం, ఎంపిటిసి జామి జయ, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మిడి రామదాసు, నాయకులు లడ్డు కేశవ పాత్రో, డి.ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.


వీరన్నకు పురస్కారం



వీరన్నను సత్కరిస్తున్న ప్రతినిధులు

సోంపేట: పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మూల వీరన్నకు అంతర్జాతీయ ఇదా సంస్థ పురస్కారాన్ని అందజేసింది. బాల్య మరణాల నిర్మూలనకు సంస్థ ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో చేస్తున్న కార్యక్రమాలకు మూల వీరన్న సహకారాన్ని అందజేస్తున్నారు. బుధవారం విజయనగరంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జి.దామోదరం, ఎం.కృష్ణారావు, బి.రాజారావు ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక అందజేసి, ఆయన సేవలను అభినందించారు. వృత్తి పరంగా విశ్రాంతి తీసుకున్నా సమాజసేవలో భాగస్వాములై ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

మండల పరిషత్ నిధులపై ఆడిట్



ఆడిట్ నిర్వహిస్తున్న ఆడిటర్లు

జలుమూరు: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల పరిషత్ నిధులపై మంగళవారం ఆడిట్ నిర్వహించారు. ఈ ఆడిట్‌లో జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ నిధుల జమా ఖర్చుల వివరాలను ఆడిట్ నిర్వహించినట్లు సీనియర్ ఆడిటర్ వి.హేమ సుందరరావు తెలిపారు. అందులో భాగంగా పంచాయతీల వారీగా జమా ఖర్చుల రికార్డులను తనిఖీ చేసి ఆడిట్ నిర్వహించారు. ఆయనతోపాటు అసిస్టెంట్ ఆడిట్ అధికారి ఐ.రామన్న, పాల్గొన్నారు.

బీజామృతంతో విత్తనశుద్ధి

ఆమదాలవలస: మండలంలోని చేపేనపేట యూనిట్ నిమ్మతొర్లాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నక్క చిరంజీవి, సురేష్ ఆధ్వర్యంలో రైతులు బీజామృతంతో విత్తన శుద్ధి చేశారు. వారు మాట్లాడుతూ విత్తనాలను బీజామృతంలో విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల నేల నుండి వచ్చే వైరస్, తెగుళ్లు, శిలీంద్రాల నుండి విత్తనాలకు రక్షణ ఉంటుందని తెలిపారు. విత్తనాలు మొలక శాతం అధికంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మల్లేష్, కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో దగా పడ్డారు

సర్పంచ్‌ల అరెస్టును ఖండించిన అచ్చెన్న



మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

సిఎం జగన్ పాలనలో గ్రామ సర్పంచ్‌లు దగాపడ్డారని, గ్రామ పంచాయతీల అభివృద్ధికి జగన్ సర్కార్ మంగళం పాడిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా అభివద్ధి నిధులను విడుదల చేయలేదని, కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 14, 15వ ఆర్థిక సంఘం నుండి విడుదలైన రూ.8,608 కోట్లను ప్రభుత్వం దారిమళ్లించి సర్పంచులు, పంచాయతీల నోట్లో మట్టికొట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,918 పంచాయతీ సర్పంచులు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటాలను ఉక్కు పాదంతో అణగదొక్కుతోందన్నారు. అలిపిరి నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టి, తమ సమస్యలను వెంకన్నస్వామికి చెప్పుకునేందుకు బయల్దేరిన సర్పంచులను, సర్పంచుల సంఘం నేతలను పోలీసులు నిర్బంధించడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అరెస్టు చేసిన సంఘం నేతలను తక్షణమే విడుదల చేయాలని, పంచాయతీల నుండి లాక్కున్న నిధులను తిరిగి వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు.

విశాఖ రాజధానితో అభివృద్ధి సాధ్యం

వైసిపి నాయకుడు చింతాడ రవికుమార్



అవగాహన కల్పిస్తున్న చింతాడ రవికుమార్

ప్రజాశక్తి - ఆమదాలవలస

విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ఏర్పాటు అయితే ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందుతాయని వైసిపి నాయకులు చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బొబ్బిలిపేట గ్రామంలో విశాఖపట్నం పరిపాలన రాజధాని- సిక్కోలు ఆత్మగౌరవం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గడపగడపకు వెళ్లి పరిపాలన రాజధాని వల్ల కలిగే లాభాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దూర దృష్టితో మూడు ప్రాంతాలు అభివద్ధి చెందాలన్న ఉద్దేశంతో మూడు రాజధానుల అంశాన్ని తీసుకువచ్చారని అన్నారు. విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ఏర్పాటు అయితే జిల్లా అభివద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో అత్యధికంగా లాభం శ్రీకాకుళం జిల్లా సొంతమవుతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివద్ధి చెందాలన్న ఉద్దేశంతో ఉత్తరాంధ్రకు విశాఖపట్నం పరిపాలనా రాజధాని, ఆంధ్ర ప్రాంతానికి అమరావతిలో శాసన రాజధాని, శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమ ప్రాంతానికి కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని ప్రయత్నిస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో పరివర్తన్ ట్రస్ట్ సభ్యులు, బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండలాలకు చెందిన వైసిపి నాయకులు, బొబ్బిలిపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నారాయణమూర్తి జయంతి వేడుకలు



వృద్ధులకు దుప్పట్లు, బియ్యం అందజేస్తున్న రాజేష్

ప్రజాశక్తి - కవిటి

లోళ్ల నారాయణమూర్తి అనేది ఓ పేరు కాదని, అది ఒక వ్యవస్థని సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. లోళ్ల నారాయణమూర్తి 74వ జయంతి వేడుకలు స్థానిక కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు సర్పంచ్ పూడి లక్ష్మణరావు, కళ్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత లోళ్ల రాజేష్ బహుమతులు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 200 కుటుంబాలు లోళ్ల నారాయణమూర్తి కంపెనీల ద్వారా బతుకుతున్నాయని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని 50మంది పేదలకు జనసేన పార్టీ తరుపున దుప్పట్లు, బియ్యం ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు జానకిరామయ్య, రాజేంద్రప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం బిందు మాధవి, బల్లెడ రమేష్, జన సైనికులు ప్రశాంత్, కాళీ, పథ్వీ, ఉమ, జోగారావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వంశధార అధికారులు నిద్ర పోతున్నారా?



వజ్రపుకొత్తూరు: వంశధార శివారు భూములకు సాగునీరు అందించడంలో వంశధార అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, సాగునీరు అందించకుండా అధికారులు నిద్ర పోతున్నారా అని మండల కో-అప్షన్ సభ్యుడు మరడ భాస్కరరెడ్డి అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా వంశధార అధికారులు తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వంశధార అధికారుల అలసత్వంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారని అన్నారు. వంశధార కాలువపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల షట్టర్‌లు మరమ్మతులు లేక నీరు వథాగా పోతుందని సైనూరు సర్పంచ్ అట్టాడ గోపి, ఎంపిటిసి బమ్మిడి రాజేశ్వరి మోహనరావులు తెలిపారు. షట్టర్‌లకు మరమ్మతులు చేస్తే నీరు దిగువ ప్రాంతానికి వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. భూ సర్వే డ్రోన్‌ల సహాయంతో జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు క్షేత్రస్థాయిలో సహకారం అందించాలని తహసీల్దార్ బి.అప్పలస్వామి కోరారు. ప్రతి మండల సమావేశానికి అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కావడం లేదని ఇలా అయితే సభ్యులకు సమాధానము ఎవరు ఇస్తారని మండల ప్రత్యేక అధికారి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ నిలదీసారు. ఇది ఉద్యమాల గడ్డ.. ఊపిరి తీసేస్తరు అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మండలానికి ఆరు అంగన్వాడీ భవనాలు మంజూరైనట్లు ఎసిడీపీఓ పాపినాయుడు తెలిపారు. సబ్సిడీ పై రబీ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఎఓ కిరణ్ వాణి తెలిపారు. పశువులకు వింత వైరస్ సోకి దూడలకు శరీరంపై కురుపులు ఇబ్బంది కలిగిస్తున్నాయని దీనికి సంబంధించి మెడిసిన్ కోసం వెటర్నరీ లో రైతులు సంప్రదించాలని పశు వైద్యాధికారి డాక్టర్ మెట్ట పాపారావు కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సిహెచ్. ఈశ్వరమ్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, వైస్ ఎంపీపీ లు తమ్మినాన శ్రావణి, వంక రాజు, అధికారులు, సర్పంచ్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

బూర్జ: చట్టాలపై అవగాహన అవసరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రత్నాంజలి అన్నారు. బుధవారం మండలంలోని కళపర్తి పంచాయతీ జికెఆర్.పురం, సలికంలో విద్యార్థులకు లింగ వివక్ష, గృహ హింస, బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బిర్లంగి వరహాలనాయుడు, మహిళా పో లీస్ దివ్య, అంగన్వాడీ కార్యకర్త అరుణ, రమణ, జ్యోతి, ఆశా వర్కరు, విద్యార్థులు పాల్గొన్నారు.

అతి వేగం.. ఆయువు తీసింది




ప్రకాష్ మృతదేహం

ప్రజాశక్తి - కవిటి

వేగంగా ఇంటికి చేరుకోవాలనే ఆతృత ఓనిండు ప్రాణాన్ని బలితీసుకుంది. వారం రోజులుగా తన కోసం ఎదురుచూస్తున్న భార్య, పిల్లల్ని ఎప్పుడెప్పుడు కలుసుకుంటానా అనే ఆలోచనే ఆ వ్యక్తి ప్రాణం హరించివేసింది. వివరాల్లోకి వెళ్తే కవిటి మండలం జగతి ఆంజనేయ స్వామి గుడి మలుపు వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన పొన్నంగి ప్రకాష్(49) మృతి చెందాడు. మండల కేంద్రంలోని ఓ హోటల్‌లో వంట మనిషిగా పనిచేస్తున్న ప్రకాష్ వారంలో ఒకసారి ఇంటికి వెళ్లి వస్తుంటాడు. అదే విధంగా బుధవారం ఉదయం ఇంటికి వెళ్తుండగా జగతి గ్రామంలోని మలుపు వద్ద బండి అదుపుతప్పి గోతిలో పడింది. దీంతో ప్రకాష్‌కు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతునికి భార్య విమల, భరత్ కుమార్, రామ్‌చరణ్ అనే ఇద్దరు కుమారులు, కీర్తి అనే కుమార్తె ఉన్నారు. మతదేహాన్ని సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. భార్య విమల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని..



సంతోష్‌కుమార్ (ఫైల్)

బూర్జ: మండలంలోని మర్రిపాడు జంక్షన్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, ముగ్గురు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. మంగళవారం రాత్రి శ్రీకాకుళం నుంచి ముగ్గురు వ్యక్తులు ఒకే బైక్ మీద పాలకొండ వస్తుండగా మర్రిపాడు జంక్షన్ వద్ద మదనాపురానికి చెందిన గొర్ల గోవిందరావు పాలకొండ నుంచి మదనాపురం వెళ్తుంగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పాలకొండ మండలం చిన్న బల్లంకి వీధికి చెందిన నాదెళ్ల సంతోష్ కుమార్(30) తలకు తీవ్ర గాయం కావడంతో మతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బోనుముద్ర దుర్గాప్రసాద్, గాయపడ్డారు. సింహాద్రి,



మధుసూదనరావుకు కాలు విరిగాయి. నిర్లక్ష్యంగా వాహనం నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. ఎస్ఐ రాఘవేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

టెక్కలి రూరల్ :మండలం కేంద్రంలోని ఆదిఆంధ్రావీధి సమీపంలో బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని మతిస్థిమితం లేని వ్యక్తి మతి చెందాడు. అక్కడున్న జాతీయ రహదారి సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని టెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

దహన సంస్కారాలకు 'అభయం' సాయం

మతిస్థిమితం లేని వ్యక్తి అంత్యక్రియలకు అభయం యువజన సేవా సంఘం రూ.5వేలు ఆర్థిక సాయం చేసింది. బుధవారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కానిస్టేబుల్ మోహనరావుకు పై మొత్తం అందించారు. కార్యక్రమంలో అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు, సభ్యులు ఎన్.సింహాచలం, కిరణ్‌కుమార్, మహిళా పోలీసు సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

కోటబొమ్మాళి: మండలంలోని చిన్నబమ్మిడి గ్రామంలో మంగళవారం రాత్రి విద్యుదాఘాతంతో వజ్రపుకొత్తూరు మండలం శివరాంపురం గ్రామానికి చెందిన మామిడి జగదీష్(18) మృతిచెందాడు. జగదీష్ చిన్నబమ్మిడికి చెందిన వాన ఆదినారాయణ వద్ద లారీ క్లీనర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి జగదీష్ లారీ కడుగుతుండగా విద్యుత్ షాక్ తగిలి లారి నుంచి కిందకు పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ జగదీష్‌ను చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలిస్తుంగా మార్గం మధ్యలో మృతిచెందాడు. ఎస్ఐ షేక్ ఖాదర్ భాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



రాము మృతదేహం

పొందూరు: పొందూరు రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి మంగళవారం రాత్రి మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన గెడ్డబోయిన రాము(38) మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం. మృతుడు కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. మనస్థాపంతో రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారించారు. మంగళవారం ఇంటి నుంచి వెళ్లి, తిరిగిరాలేదని, కుటుంబసభ్యుల వద్ద వెతికామని కుటుంబసభ్యులు చెప్పారు. రైలు కిందపడి ఎవరో మృతిచెందినట్లు సమాచారం రావడంతో వెళ్లి చూడగా రాము మృతిచెంది ఉన్నట్లు తెలిపారు. కుటుంబసభ్యులు బోరున రోదించారు. మృతునికి భార్య అప్పలరాజు, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

పనులు వేగవంతం చేయాలి

జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ



మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ విజయ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. జెడ్‌పి స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఒకటి, రెండు, నాలుగు, ఏడో స్థాయి సమావేశాలకు ఆమె అధ్యక్షత వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. జిల్లాలోని కొన్ని పిహెచ్‌సిల్లో వైద్యుల కొరత ఉందని, వాటిని భర్తీ చేయాలని కోరారు. ఇంటి వద్దకే వైద్యుడు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏడు, ఒకటి స్థాయి సమావేశాల్లో విద్యుత్, పంచాయతీ రాజ్, రహదారులు , భవనాల శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వంశధార, తోటపల్లి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించారు. ఆరో స్థాయి సమావేశానికి జెడ్‌పి వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు అధ్యక్షత వహించారు. ఆధార్ కార్డులో చిరునామా నమోదు ప్రక్రియపై వాలంటీర్ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించి సచివాలయాల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలు కారణాలతో రద్దయిన కార్డుల స్థానంలో కొత్త లబ్ధిదారులకు కార్డులు మంజూరు చేయాలన్నారు. మూడో స్థాయి సంఘ సమావేశం జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పి.శ్రావణి అధ్యక్షతన వ్యవసాయ, మార్కెటింగ్, మత్స్య, పట్టు పరిశ్రమలు, ఉద్యానవన, అటవీ శాఖల ప్రగతిపై సాగింది. సమావేశాల్లో జెడ్‌పి సిఇఒ ఆర్.వెంకట్రామన్, డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు, జిల్లా పౌర సరఫరాల అధికారి డి.వి.రమణ, డిఇఒ జి.పగడాలమ్మ, సమగ్ర శిక్ష ఎపిసి ఆర్.జయప్రకాష్, డిఎంహెచ్ఒ బి.మీనాక్షి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలకు పరామర్శ



కార్యకర్తను పరామర్శిస్తున్న గౌతు శిరీష

మందస: మండలంలోని సువర్ణపురం, దున్నూరు, నాతుపురం, బొడ్డులూరు, బహడపల్లి గ్రామాలలో పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష బుధవారం రాత్రి పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వారిలో మనో ధైర్యాన్ని కల్పించారు. బహడపల్లి లో ఇటీవల మరణించిన సాలిన దుర్యోధన, రాంపురంలో రాళ్లపల్లి భాస్కరరావు కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, రట్టి లింగరాజు, బమ్మిడి కర్రయ్య, నవీన్ యాదవ్, తమ్మినేని ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో మూడు రాజధానుల దుమారం



మూడు రాజధానులపై అభ్యంతర పత్రం అందిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశంలో మూడు రాజధానులు అంశంపై అధికార వైసిపి, టిడిపి మధ్య దుమారం రేగింది. చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. కో-ఆప్షన్ సభ్యులు సాలీనా ఢిల్లీయాదవ్ ప్రతిపాదించిన మూడు రాజధానులకు మద్దతు తెలుపుతూ తీర్మానం చేయాలన్న అంశంపై టిడిపి సభ్యులు అభ్యంతరం తెలిపారు. దీంతో వైసిపి, టిడిపి నేతల మధ్య వాదోపవాదాలు జరిగాయి. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్, అన్ని రాజకీయ పార్టీలు అమరావతికే మద్దతు తెలిపాయని టిడిపి సభ్యులు స్పష్టం చేశరు. మూడు రాజధానులకు మద్దతుగా చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం సభను వాకౌట్ చేశారు. అనంతరం కౌన్సిల్ సమావేశం యథావిధిగా కొనసాగింది. అజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన పనులు రూ.60 లక్షలతో చేసేందుకు ఆమోదించారు. జీరో అవర్‌లో పలు వార్డు కౌన్సిలర్లు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. కౌన్సిలర్ మధుమూర్తి మాట్లాడుతూ తన వార్డులో అభివృద్ధి పనుల సమాచారం ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ కమిషనరు రమేష్ మాట్లాడుతూ ఇక ముందు వార్డులో జరిగే కార్యక్రమాలు అన్నీ కార్యాలయం నుండే పిలుపు ఉంటుందన్నారు. వైస్ చైర్మెన్ లాభాల స్వర్ణమణి తన వార్డులో డమ్మీ చేసిన కుళాయి కనెక్షన్లకు మళ్లీ పన్ను కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గతంలో డమ్మీ చేస్తూ నాటి మున్సిపల్ కమిషనర్ నుండి లేఖ తీసుకున్నామని, మళ్లీ పన్నులు ఎలా వేస్తారని ప్రశ్నించారు. అమీన్ సాహెబ్‌పేటలో శ్మశాన వాటికలో విద్యుత్ దీపాలు లేవని సాలీనా ఢిల్లీ తెలిపారు. వార్డ్ కౌన్సిలర్ మధుమూర్తి రెవెన్యూలో నెలకొన్న సమస్యలను వివరించారు. మణికంఠ థియేటర్ వెనుక గృహ నిర్మాణశాఖ కేటాయించిన స్థలాలకు పట్టాలు ఇవ్వలేదన్నారు. సిఇచ్‌డిటి సంతోష్‌కుమార్ సమాధానం ఇస్తూ ఇకెవైసి సమస్యగా ఉందన్నారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

రాకాసి గెడ్డపై వంతెన నిర్మించాలి



వినతిపత్రం అందిస్తున్న సురేఖ

వజ్రపుకొత్తూరు: మెట్టూరు-ఒంకులూరు మధ్య రాకాసి గెడ్డపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి, ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్‌ను ఎంపిటిసి కొండప్ప సురేఖ బుధవారం కోరారు. మండల పరిషత్‌లో వారిని కలిసి వినతిపత్రం అందించారు. బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నారు. వజ్రపుకొత్తూరు, మందస మండలాలను అనుసంధానం చేసే వంతెన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. జగన్ పాదయాత్ర సమయంలో వంతెన నిర్మాస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆమెతో పాటు సర్పంచ్‌లు దున్న బాలరాజు, మల్లేశ్వరరావు, హేమారావు ఉన్నారు.



గడ్డికుప్పలో దాచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

చోరీకి గురైన మద్యం పట్టివేత

నిందితుల కోసం గాలింపు

ప్రజాశక్తి - లావేరు

మండలంలోని మురపాక పంచాయతీ గుంటుకుపేట కూడలిలోని ప్రభుత్వ మద్యం షాపులో సోమవారం అర్ధరాత్రి దుండగులు రూ.11.57 లక్షల విలువైన 7087 మద్యం సీసాలను దొంగలించిన విషయం తెలిసిందే. రంగంలోకి దిగిన పోలీసులు బుధవారం సాయంత్రం కేశవరాయునిపాలెం గ్రామానికి ఆనుకొని ఉన్న కనకరాజు కొబ్బరితోటలో చోరీకి గురైన మద్యం పట్టుకున్నారు. కొన్ని సీసాలను కొబ్బరి తోటలో పాతిపెట్టగా, మరికొన్ని సీసాలు వరి గడ్డి కుప్పలో దాచిపెట్టడాన్ని పోలీసులు గుర్తించారు. చోరీకి పాల్పడిన వారి ఆచూకీ లభ్యం కాలేదు. పట్టుకున్న మద్యంను ట్రాక్టర్‌తో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పలాస

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కౌన్సిలర్స్, వైసీపీ నాయకులకు సూచించారు. కాశీబుగ్గ ప్రగతి భవనంలో బుధవారం రాత్రి కౌన్సిలర్స్‌తో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తికి అవసరమైన రుణాలను రాష్ట్ర ప్రభుత్వం సెరవేగంగా చెల్లిస్తోందని చెప్పారు. ఎవరైనా ఉంటే 90 రోజుల స్కీమ్‌లో వారిని వెంటనే చేర్పించి, వారి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించాలని మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్‌ను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవాని శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

ప్రజాశక్తి - కోటబొమ్మాళి

వైసిపి ప్రభుత్వం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో అచ్చెన్నను టిడిపి కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా అచ్చెన్న వారికి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన చేస్తోందని, ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరో రెండేళ్ల ఓపిక పడితే మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తుందని, అప్పటివరకు ఈ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం యాదవ సంఘం నాయకులు అచ్చెన్నను కలిసి సన్మానించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన వారిని సత్కరిస్తున్న గురునాథ్

నరసన్నపేట: నరసన్నపేట కేంద్రంలో ఫిషరీ మెన్ కో-పరేటివ్ నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా సింగిడి వాసు, ఉపాధ్యక్షులు దువ్వారపు గురునాథరావు ఆధ్వర్యాన నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాడిపూడి నారాయణరవు, ఉపాధ్యక్షులుగా లోకేష్, సెక్రటరీగా కామేశ్వరరావు, డైరెక్టర్‌గా సర్వేపల్లి ఈశ్వరరావు, తాతపూడి వెంకటరమణ, చెల్లయ్య, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, వాసుదేవరావు, మణిబాబు ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

బ్యాంకు సేవలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - జలుమూరు

బ్యాంకు సేవలపై ఖాతాదారులు అవగాహన కలిగి ఉండాలని ఎపిజివిబి రీజనల్ మేనేజర్ రాఘవేంద్రరావు అన్నారు. మండలంలోని చెన్నాయివలస గ్రామంలో బుధవారం బుడితి ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్ రాజేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. డ్వాక్రా మహిళలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని సిఎస్‌పిల వద్ద జరిపిన లావాదేవీలకు రిసిప్ట్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గతంలో ఈ గ్రామంలో సిఎస్‌పిగా పనిచేసిన దువ్వారపు మీనాక్షి రూ.12.67 లక్షలు బ్యాంకు లింకేజీ ఇతర బ్యాంకు నిధులు దుర్వినియోగం చేయగా ఆ నిధులను రికవరీ చేసి బ్యాంకుకు జమ చేశామని రీజనల్ మేనేజర్ రాఘవేంద్రరావు చెప్పారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ వాసు, ఏరియా మేనేజర్ కోటి, వెలుగు ఎపిఎం శ్రీనివాసరావు, సిఎఫ్ అప్పన్న, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రేపు జాబ్‌మేళా

సోంపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం వద్ద శుక్రవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ బెందాళం వెంకటరమణ తెలిపారు. బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాల సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాలో సుమారు 13 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులతో జాబ్ మేళాకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

డప్పు కళాకారులకు భూమి ఇవ్వాలి

పలాస: డప్పు కళాకారులకు మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు సన్నశెట్టి రాజశేఖర్, దళిత డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గణేష్, అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 20న జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హరిపురం మార్పు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు మట్ట ఖగేశ్వరరావు, నానుబాల ప్రభాకరావు, పుట్టుమ ఢిల్లీశ్వరావు,తోట సిమ్మయ్య, ఇప్పిలి తాతారావు, దేవాది బుడ్డు, తవిటయ్య, పాల్గొన్నారు.

బెడ్ షీట్లు పంపిణీ

ప్రజాశక్తి -నౌపడ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ రవికుమార్ రెడ్డి

సంతబొమ్మాళి మండలం నౌపడ బిసి బాలుర వసతిగృహంలో బుధవారం విద్యార్థులకు దుప్పట్లు, కార్పెట్‌లు పంపిణీ చేశారు. నౌపడ సర్పంచ్ ప్రతినిధి రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డెన్ ఆనందరావు విద్యార్థులకు వీటిని అందించారు కార్యక్రమంలో ఎంపిటిసి లోపింటి రాములు, బత్సల సుధాకర్, బాబ్జి, వసతిగృహా సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగిన న్యాయవాదుల నిరసన



దీక్ష చేస్తున్న న్యాయవాదులు

టెక్కలి: కోర్టు భవనాలను ఆస్పత్రి ఆవరణలోకి మార్చాలని కోరుతూ న్యాయవాదులు రెండో రోజు బుధవారం కూడా నిరసన తెలిపారు. కక్షిదారులు కోర్టులకు వెళ్లకుండా న్యాయవాదులు అడ్డుకున్నారు. ప్రస్తుత కోర్టు భవనాలు శిథిలమయ్యాయని, భయం.. భయంగా విధులు నిర్వహించలేమని తెలిపారు. మరమ్మతులకు అనుమతి లేదని సాకుతో భవనాలు ఇవ్వకపోవడం సమంజసంకాదన్నారు. తక్షణమే భవనాల మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి ఎస్.ధర్మరాజు, దాడి ధర్మారావు, సీనియరు న్యాయవాది పైల అరుణ్‌కుమార్ దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో సాయిరాజ్, వైకుంఠరావు, దవళ రాజేశ్వరరావు, పి.బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

పొందూరు: పొందూరు మండలం తండ్యాం గ్రామానికి చెందిన ఎస్.ఆరుణ మంగళవారం అర్ధరాత్రి 108 వాహనంలో ఆడపిల్లకు జన్మనిచ్చింది. అర్ధరాత్రి 1.40 సమయంలో ఒక్కసారిగా ఆమెకు పురిటినొప్పులు రావడంతో 108 వాహనానికి ఫోన్ చేశారు. జి.సిగడాం 108 వాహనం సకాలంలో చేరుకుని ఆమెను ఎక్కించుకొని రాజాం ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా పొందూరు దాటిన వెంటనే నొప్పులు తీవ్రం అయ్యాయి. వెంటనే ఇఎంటి సతీష్, పైలట్ ఉమామహేశ్వరరావు రహదారి పక్కనే వాహనాన్ని నిలిపివేసి ఆమెకు ప్రసవం అయ్యేలా వైద్యం చేశారు. అనంతరం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండగా రాజాం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు దన్యవాదాలు తెలిపారు.

పర్యావరణ సమతుల్యతతోనే మనుగడ

వజ్రపుకొత్తూరు: పర్యావరణ సమతుల్యం మానవ మనుగడకు రక్షణ కవచంగా నిలుస్తుందని గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. బుధవారం అక్కుపల్లి శివసాగర్ తీరంలో గ్రీన్ ఆర్మీ సభ్యులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా గ్రీన్ ఆర్మీ చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. కరోనా సమయంలో వైద్య సిబ్బంది పోలీస్ పారిశుధ్య కార్మికులతో పాటు మీడియా ప్రతినిధుల పాత్రను గుర్తు చేశారు. తమ సంస్థ సభ్యులు మొక్కల పెంపకంతో పాటు పేద ప్రజలకు అవసరమైన మేర సహకారం అందజేస్తామని అన్నారు. అనంతరం శివసాగర్ తీరంలో చెత్త సేకరణను చేపట్టారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బందాపు తిరుమలరావు, బత్తిన ఓంకార్, మహర్ణ, వంకల రాజారావు, శివజ్యోతి, అమ్మ రామకృష్ణ, దుర్యోధన, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న తహాశీల్దార్ పద్మావతి

ఆమదాలవలస: ఓటు హక్కుపై విద్యార్థులకు తహశీల్దార్ వై.వి.పద్మావతి అవగాహన కల్పించారు. బుధవారం పట్టణంలోని డిగ్రీ కళాశాల, టిఎస్ఆర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు అన్నది రాజ్యాంగం కల్పించిన హక్కు అని మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు హక్కు వజ్రాయుధంలా పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు చైతన్యవంతులై ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని అన్నారు. విద్యార్థులకు ఫారం సిక్స్‌ను ఇచ్చి ఓట్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మురళీధర్‌నాయక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శిరీష, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ

ప్రజాశక్తి - కవిటి



పోలాకి: మాట్లాడుతున్న కామేశ్వరరావు

అభ్యుదయ కవితా పితామహుడు గురజాడని ఎంఇఒ ధనుంజయమజ్జి కొనియాడారు. బుధవారం గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని కొనియాడారు. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో గురజాడ ఒకరని, హేతువాద భావాలు కలిగిన గురజాడ 19, 20 దశకాల్లో చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. గురజాడ కన్యాశుల్కం నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, ఈ నాటకంలో గురజాడ సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయని ఎంఇఒ అన్నారు. అభ్యుదయ కవితా పితామహుడు, కవిశేఖర మొదలైన బిరుదులు కలిగిన గురజాడ ప్రజలందరికీ వాడుక భాషలో అర్థమయ్యేలా రచనలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.వరలక్ష్మి, ఉపాధ్యాయులు మహేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాహిత్యానికి వేగుచుక్క గురజాడ

పోలాకి : ఆధునిక సాహిత్యానికి వేగుచుక్క గురజాడ అని, కొత్తపాతల మేలుకలయికతో తెలుగువారి మత్తువదల గొట్టిన భావ విప్లవకారుడని ప్రజాసాహితి సంపాదకులు పిఎస్ నాగరాజు అన్నారు . బుధవారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గురజాడ 107వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడే భాషకి చాలా దగ్గరగా ఉన్న పదాల్ని ప్రయోగించి సహజత్వానికి అద్దం పట్టిన మహనీయుడు గురజాడ అని కొనియాడారు. గురజాడ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భాషా సాహిత్యాలను గురించి గురజాడకు స్పష్టమైన ఆలోచనలున్నాయని సామాన్య ప్రజలను విద్యకు దూరంచేసే భాషా, వ్యాకరణ నియమాల స్థానంలో మాండలికాలతో సహా, సరళమైన భాషా ప్రయోగాలను అమలు చేయాలనే డిమాండ్‌తో ఆచరణాత్మకంగా కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకురాలు కె.విజయలక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి: మహాకవి గురజాడ అప్పారావు అనుసరించిన విధానాలు అనుసరణీయమని జెవివి జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు అన్నారు. స్థానిక బాలికల వసతిగృహంలో గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాలవలస ధర్మారావు, కురమాన దాలయ్య, పి.జగదీష్, మల్లారెడ్డి పద్మనాభం, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఎంపిపి ప్రతినిధి యు.ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం వజ్రపుకొత్తూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం తారకేశ్వర పండా అధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడి పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. 16 పాఠశాలల నుంచి సీనియర్ జూనియర్ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. అక్కుపల్లి పాత టెక్కలి సీనియర్ బాయ్స్ విద్యార్థులు జట్లు నగరంపల్లి, కొండవూరు జూనియర్ కళాశాల విద్యార్థులు, సీనియర్ బాలికల విభాగంలో వజ్రపుకొత్తూరు పాత టెక్కలి జూనియర్ కళాశాల, బాలికల విభాగంలో వజ్రపుకొత్తూరు మండలం పల్లిసారథి జట్లు, డిసెంబర్ 13 నుంచి 16 వరకు బ్రాహ్మణ తర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే జోనల్ మీట్‌కు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు పైల గజేంద్ర తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పుక్కళ్ళ గురయ్యానాయుడు ఎంపిటిసి ప్రతినిధి బి.మోహన్‌రావు, ఎంఇఒ తులసీరావు, వ్యాయామ ఉపాధ్యాయులు తవిటయ్య, హరిబాబు, పద్మలోచన, న్యాయ నిర్ణేతలుగా జి.లోకేష్, యాన్ రమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో అభివృద్ధి సాధ్యం

కంచిలి: చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం చూపించడం ద్వారా మంచి భవిష్యత్‌ను పొందగలమని, అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిపి పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద శ్రీరాంపురం ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వహించే ఇటువంటి క్రీడల్లో మంచి ప్రతిభ చూపడం ద్వారా జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు సైతం వెళ్లే అవకాశం లభిస్తుందన్నారు. విద్యతోపాటు క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షుడు గుమ్మడి రాందాస్, జెడ్‌పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, ఎంపిడిఒ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఒ ఎస్.శివరాంప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి: విద్యార్థులకు చదువుతో పాటు మానసిక వికాసం అవసరమని నర్సింగపల్లి సర్పంచ్ రౌతు జయమోహన్ అన్నారు. స్థానిక జెడ్‌పి పాఠశాలలో బుధవారం ప్రారంభమైన ఖోఖో, మండలస్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంబించారు. ఆయన మాట్లాడుతు చదువుతో పాటు పరిసరాల విజ్ఞానాన్ని కూడా విద్యార్థులు అవగాహన చేసుకోవాలని కోరారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మండలస్థాయి క్రీడా కో-ఆర్డినేటర్ బాడాన నారాయణరావు మాట్లాడుతూ మండలంలోని 14 పాఠశాలల నుంచి 22 బృందాలు బాలురు, బాలికల బృందాలు క్రీడల్లో పాల్గొన్నాయని అన్నారు. హెచ్ఎం సోమేశ్వరరావు ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు యరపత్ని వెంకటరమణ, ఉపాధ్యాయులు పాలవలస ధర్మారావు, రోణంకి విజయ్‌కుమార్, ఎస్.శ్రీనివాసరావు, బడగల ప్రమీళ, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

తేడా గమనించాలి

ప్రజాశక్తి - ఆమదాలవలస



సంక్షేమ పథకాల అమలులో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులోని కిల్లి వారి వీధి, చంద్రయ్యపేట, కాలేజీ వీధులలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో 87612 కోట్లు రుణమాఫీ చేస్తానంటూ అన్నదాతలను నిలువునా ముంచారని, రైతుల కోసం ఖర్చు చేసింది రూ.15వేల కోట్లని ఆయన అన్నారు. ఈ మూడున్నరేళ్లలో రైతు భరోసా ద్వారా 25,971 కోట్లు రైతుల కోసం ఈ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియచేయాలని స్పీకర్ తమ్మినేని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, తహశీల్దార్ వై.వి.పద్మావతి, వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, బొడ్డేపల్లి అజంతా కుమారి, దుంపల శ్యామలరావు, ఎండా విశ్వనాథం, మామిడి రమేష్ కుమార్, బొడ్డేపల్లి రమణమూర్తి, పోడుగు శ్రీను, సాదు చిరంజీవి, మున్సిపల్ సిబ్బంది సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



లేఅవుట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి రూరల్ : టెక్కలి మేజర్ పంచాయతీ సచివాలయం-4 చేరివీధి గడప గడపకు మన ప్రభుత్వంలో దువ్వాడ శ్రీనివాస్ పాల్గొన్నారు. లబ్ధిపొందిన పత్రాలను అందజేశారు. చేరివీధి జగనన్న లేవుట్ పరిశీలించారు. కార్యక్రంలో ఎంపిపి సరోజనమ్మ, సర్పంచ్ జి.సుజాత, ఉపసర్పంచ్ గండి విశ్వశాంతి అప్పలరెడ్డి, పీత హేమలత, వాకాడ శ్రీధర్‌రెడ్డి, మాధురి, శంకర్, జగన్నాథస్వామి, ఎం.శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆమదాలవలస, రణస్థలం, కోటబొమ్మాళి

సిఐటియు శ్రీకాకుళం జిల్లా 11వ మహాసభల వాల్‌పోస్టర్‌ను సిఐటియు నాయకులు ఆమదాలవలస, కొత్తూరు, రణస్థలం, కోటబొమ్మాళిలో బుధవారం ఆవిష్కరించారు. ఆమదాలవలసలోని కెవికె, కొత్తూరులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, రణస్థలంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ అమ్మన్నాయుడు, కోటబొమ్మాళిలో సిఐటియు కార్యాలయంలో హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 3, 4 తేదీల్లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏడు రోడ్ల జంక్షన్ నుండి డైమండ్ పార్క్ వరకు ప్రదర్శన, బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలకు ప్రధాన వక్తలుగా సిహెచ్ నర్సింగరావు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ హాజరవుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని చెప్పారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు ద్రోహం చేయడానికి పూనుకున్నాయని అన్నారు. 8గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చాలని చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభల్లో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు సిఐటియు ఆమదాలవలస మండల కార్యదర్శి పంచాది లతాదేవి, పి.భూలక్ష్మి, పారిశుధ్య కార్మిక సంఘం నాయకుడు తాడి సంతోష్, ప్రమీల, దాలిబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గురునాయుడు, రణస్థలం మండల నాయకులు ఎస్.రాజాబాబు, బి.మురళి, పి.తారకేశ్వరరావు, సనపల ఆనందరావు, దుంపల రామారావు, సిహెచ్ వెంకటరావు, కాంతారావు, జయమ్మ, గౌరమ్మ, వెంకటమ్మ, గణపతి, రవి, రమణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - పలాస

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, స్వచ్ఛంద కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని ప్రజలకు సేవలు అందించాలని పలాస వైశ్య సంఘం అధ్యక్షులు మల్లా కృష్ణారావు అన్నారు. పలాస వైశ్య సంఘంలో శ్రీకాకుళం జెమ్స్, పలాస లైన్స్ క్లబ్ ఆఫ్ క్యాజుల్యాండ్ వనతి ఆధ్వర్యాన బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 350 మంది రోగులకు వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో వైశ్య సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షులు మల్లా పద్మజ, లైన్స్ క్లబ్ ఆఫ్ క్యాజుల్యాండ్ వనిత అధ్యక్షులు మల్లా జయశ్రీ, కార్యదర్శి పి.శ్వేతకుమారి, సభ్యులు ఎం.రూపవతి, జ్యోతి, గాయత్రి, రాఖీ, లైన్స్‌క్లబ్ ఆఫ్ క్యాజులాండ్ సభ్యులు ఎం.కామేశ్వరరావు, ఎం.కుమారస్వామి, జెమ్స్ వైద్యులు సాయి తేజ, బాలాజీ, మార్కెటింగ్ మేనేజర్ తిరుపతి ఎడ్యుకేట్ ప్రదీప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - వజ్రపుకొత్తూరు

జాతీయ ఆహార భద్రతా మిషన్‌లో భాగంగా పొద్దు తిరుగుడు విత్తనాలను ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ పంపిణీ చేశారు. బుధవారం వజ్రపుకొత్తూరులోని సచివాలయంలో రైతులకు పంపిణీ చేశారు. 50 ఎకరాలకు సరిపడ పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఎకరాలు రెండు కిలోల విత్తనాలు సరిపోతాయని అన్నారు. కిలో విత్తనాల ధర రూ.940 కాగా ప్రతి కిలోకు రూ.260 రాయితీ ఇస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పుక్కల్ల గురయ్యానాయుడు, వైస్ ఎంపిపి వంక రాజు, ఎఒ కిరణ్‌వాణి, రైతులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పలాస

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మహిళా మార్గదర్శి కో-ఆర్డినేటర్ సుమశ్రీ అన్నారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్‌పై ముందస్తుగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో హెచ్ఐవి చాపకింద నీరులా విస్తరిస్తోందన్నారు. దీన్ని నివారించేందుకు ముందులు లేనందున నివారణ ఒక్కటే మార్గమన్నారు. సరైన అవగాహనతోనే దీన్ని నియంత్రించగలమని అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం చిట్టిబాబు, ఉపాధ్యాయులు సూర్యారావు, మీనా, సుశీల, శ్రీనివాసరావు, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుమశ్రీ

రుణాలను సద్వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

మహిళా సమాఖ్య ద్వారా డ్వాక్రా సంఘాలకు ఇస్తున్న రుణాలను సద్వినియోగించుకోవాలని డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఇప్పిలి సీతారాం అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో సిఎఫ్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 డ్వాక్రా గ్రూపులకు 11.75 లక్షల రుణ వితరణ చేయడం జరిగిందని అన్నారు. గ్రూపులకు శ్రీనిధి ద్వారా రుణాలు అందజేస్తామని తెలిపారు. ఎపిఎం గురువెల్లి నారాయణరావు మాట్లాడుతూ జగనన్న తోడు, శ్రీనిధి రికవరీ చేయాలన్నారు. వైసిపి ఆసరా ప్రతి ఒక్కరికీ వర్తించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షులు సనపల జయలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ తులసీరావు, సిసిలు వరదరాజు, పద్మావతి, సరోజినీ, విఇఒలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

కంచిలి: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎంపిపి పైల దేవదాసురెడ్డి, జాడుపూడి సర్పంచ్ పలికల ద్రాక్షాయణి అన్నారు. బసవపుట్టుగ, గొల్లపుట్టుగ, జాడుపుడి కాలనీలో పంచాయతీ నిధులతో రహదారి నిర్మాణాలకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిరియా విజయ, సాయిరాజ్ చొరవతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పి.జయరాం, ఎంపిటిసి జామి జయ, పిఎసిఎస్ అధ్యక్షులు జి.రామదాసు, నాయకులు కేశవ, డి.ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ సరితా సమాజం

ఉపాధ్యక్షులుగా భాస్కరరావు

కోటబొమ్మాళి: రాష్ట్ర నాయి బ్రాహ్మణ సరితా సమాజం ఉపాధ్యక్షులుగా బడ్డిపేట గ్రామానికి చెందిన పట్నాన భాస్కరరావు బుధవారం ఎన్నికయ్యారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆయనను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. భాస్కరరావుసంఘం అభివృద్ధికి పాటుపడ్డారని వ్యవస్థాపక అధ్యక్షులు గంగుపట్టి నాగేశ్వరరావు తెలిపారు. భాస్కరరావు నాయకత్వంలో శ్రీకాకుళంలోని నాయిబ్రాహ్మణ సోదరులకు మేలు జరగాలని, వారి హక్కుల కోసం పోరాటం చేయాలని అన్నారు. టిడిపి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. భాస్కరరావు ఎన్నికపై నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆమదాలవలస: 73వ రాజ్యాంగ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో విద్యార్థులకు రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలను బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కణితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. చట్టాలు, వాటి విధివిధానాలను తెలుసుకొని నడుచుకోవాలన్నారు. కార్యక్రమానికి పరిశీలకులుగా న్యాయవాదులు హనుమంతు అచ్చెన్నాయుడు, సనపల ప్రసాదరావు, త్రినాథరావు వ్యవహరించారు. పేపర్ వ్యాలూయేషన్ను సీనియర్ న్యాయవాది బొడ్డేపల్లి మోహన్‌రావు చేపట్టారు.

కాలువలు నిర్మించాలి

వజ్రపుకొత్తూరు : పూండిలో మురుగునీటి కాలువలు నిర్మించాలనిసిపిఎం మండల నాయకులు ఎన్.మోహనరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు బొడ్డు వాసుదేవరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పూండిలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన కూడలికి సరైన రోడ్డు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో వర్షపునీరు రోడ్డుపైనే నిలిచిపోతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలువ లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైనే నిలిచిపోతుందని అన్నారు. రహదారిని అటు అమలపాడు టు పెట్రోల్ బంక్ వరకు విస్తరించాలని డిమాండ్ చేశారు. వారితో పాటు నాయకులు కె.బాలరాజు, బి.ఆనందరావు, వంకల అప్పయ్య పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో అగ్రికల్చర్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - మెళియాపుట్టి

మండల మహిళా సమైక్య భవనంలో అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. పర్లాకిమిడి (ఒడిశా) సెంచూరియన్ ఎమ్మెస్ స్వామినాథన్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హాజరై వ్యవసాయ సంబంధించిన విషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో బి.ఉదయ్‌కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, సర్పంచ్‌లు జనపరెడ్డి కన్నబాబు, పి.చంద్రరావు, గౌరీస్, వాసు, జయముని, రుషి, లలిత, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెడ్డి శాంతి